బుధ వారం
08-11-2023
సంపుటి - 08,
సంచిక - 382
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు వార్త పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

### ఢిల్లీలో మాకు ఎవ్వరు బాసులు లేరు

# ప్రజలే మా బాసులు

## కాంగ్రెస్ వస్తే మళ్లీ మత కల్లోలాలు తప్పవు



- రాహుల్‌కు ఎవుసం తెలుసా
- ధరణి తీసేస్తే రైతుబంధు సంగతి ఎలా
- గొడ్డలి భుజాన పెట్టుకుని తిరుగుతున్నారు
- అందుకే ఆలోచించి ఓటేయాలి
- ఆగమాగం అయితే వెనక్కి పోతాం
- వారు వస్తే ఇవన్నీ ఆగమవుతాయి జాగ్రత్త
- పదేళ్లుగా ప్రశాంతంగా తెలంగాణ
- పెద్దపల్లి సభలో సీఎం కెసిఆర్ విమర్శలు
- కాంగ్రెస్ హయాంలో రైతులకు అనేక కష్టాలు
- అప్పుల కోసం తలుపులు, మోటర్లు పీక్కుపోయింది మరుస్తామా
- ఇప్పుడిప్పుడే రైతుల మొఖాలు తెల్లబడుతున్నాయి
- కరెంట్, రైతుబంధుతో ఆనందంగా ఉన్నారు
- బిసిలంతా చైతన్యం కావాలని పిలుపు
- మంథని సభలో సీఎం కెసిఆర్ ఘాటు విమర్శలు

**మంథని,నవంబర్ 7 (సమ సమాజం):** కాంగ్రెస్ హయాంలో రైతులు ఎన్నో బాధలు పడ్డారని సీఎం కేసీఆర్ చెప్పారు. యాభై ఏండ్లకు పైగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏనాడు రైతుల మేలును పట్టించుకోలేదని విమర్శించారు. మంథని నియోజకవర్గంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడిన సీఎం.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులు బ్యాంకుల నుంచి అప్పులు తీసుకుని కట్టకపోతే తలుపులు పీక్కపోయిన విషయాన్ని గుర్తుచేశారు. కర్ణాటకలో 5 గంటల కరెంటు ఇస్తున్నమని గప్పాలు కొట్టిన ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కూ చురకలు వేశారు.'కాంగ్రెస్ హయాంలో పంట పెట్టుబడి కోసం బ్యాంకుల నుంచి అప్పు తెచ్చుకున్న రైతు తిరిగి కట్టకపోతే ఇంటి తలుపులు పీక్కపోయిండ్రు. బావుల కాడి మోటార్లు ఎత్తుకపోయిండ్రు. అంతేగానీ రైతుల కోసం నాడు ఒక్క రూపాయి ఇయ్యలే. ఇప్పుడు రైతుబంధు అనే పథకాన్ని సృష్టించింది బీఆర్ఎస్ ప్రభుత్వం. దాంతో ఇయ్యాల్ల కొంచెం కొంచెం రైతుల మొఖాలు తెల్లబడుతున్నయ్. రైతుబంధు రూపంలో పెట్టుబడి వచ్చి, పంటలకు 24 గంటల కరెంటు వచ్చి ఇప్పుడిప్పుడే రైతులు గడ్డకుపడే పరిస్థితి వస్తున్నది' అని సీఎం చెప్పారు. 'గ్రామాలు సల్లగుండాలె, వ్యవసాయ స్థిరీకరణ జరగాలె, రైతులు మంచిగ బతుకాలె అని

4వ పేజీలో...

## బిఆర్ఎస్‌కు కీలకంగా మారిన గజ్వేల్



- ఈటెల పోటీతో రాష్ట్రంలో సర్వత్రా ఉత్కంఠ
- ప్రచారంలో పలు సమస్యలతో దూసుకుపోతున్న ఈటెల
- ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్న హరీష్ రావు

**గజ్వేల్, నవంబర్ 7 (సమ సమాజం):** గజ్వేల్ నియోజకవర్గం ఇప్పుడు అందరి దీష్టిని ఆకర్శిస్తోంది. ఇక్కడి నుంచి కెసిఆర్‌పై పోటీకి మాజీమంత్రి, బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ రంగంలోకి దిగడంతో పోటీ రసవత్తరంగా మారింది. కెసిఆర్ ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ఈటెల దీనిని బాగా

4వ పేజీలో...

## వర్క్ ఫ్రం జైల్ .. సీఎం కేజీవ్రాల్‌తో ఆప్ ఎమ్మెల్యేలు



**న్యూ ఢిల్లీ, నవంబర్ 7 (సమ సమాజం):** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లు జారీ చేసిన నేపథ్యంలో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ అధినేత అరవింద్ కేజీవ్రాల్ సోమవారం పార్టీ ఎమ్మెల్యేలతో కీలక సమావేశం నిర్వహించారు. ఒక వేళ కేజీవ్రాల్‌ను ఈడీ అరెస్ట్ చేసినా, ముఖ్యమంత్రిగా ఆయనే కొనసాగాలని పార్టీ ఎమ్మెల్యేలంతా ముక్తకంఠంతో కోరినట్టు ఆప్ వెల్లడించింది. గతవారం కేజీవ్రాల్‌కు ఈడీ సమన్లు జారీచేసిన విషయం తెలిసిందే. అయితే ఈడీ ఆరోపణల్ని రాజకీయ ప్రేరేపితంగా పేర్కొంటూ సమన్లను ఆయన తిరస్కరించారు. నవంబర్ 2 నాటి ఈడీ

4వ పేజీలో...

## ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి



**సిద్దిపేట, నవంబర్ 7 (సమ సమాజం):** సీఎం కేసీఆర్ నియంత పాలనపై తిరుగుబాటు చేసి ఇంత పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బీజేపీ అభ్యర్ధి ఈటల రాజేందర్ నామినేషన్ కార్యక్రమంలో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్‌లో 30 వేల కుటుంబాల భూములను లాక్కున్న కర్కోటకుడు కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మాఫియా విలయతాండవం చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు

4వ పేజీలో...

## మీరు పడ్డ గోసలను యాది చేసుకోండి

- మీ కోసం యుద్ధం చేసి జైలుకు పోయిందెవరో చూడండి
- ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా జాబ్ క్యాలెండర్ అంటే నమ్మేదెవరు?
- బీజేపీకి అవకాశమిస్తే... 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తాం
- బీసీ నాయకుడే ముఖ్యమంత్రి అవుతారు
- కరీంనగర్ లో పాదయాత్ర ప్రారంభించిన బండి సంజయ్



**కరీంనగర్, నవంబర్ 7 (సమ సమాజం):** నిరుద్యోగ తమ్ముళ్లారా...... కేసీఆర్ రాక్షస పాలనలో మీరు పడ్డ గోసలు ఈ 23 రోజులు గుర్తుచేసుకోండి. మీ కుటుంబాలు పడుతున్న బాధలను యాది చేసుకోండి. 9 ఏళ్లుగా ఒక్క ఉద్యోగం భర్తీ చేయకుండా జాబ్ క్యాలెండర్

3వ పేజీలో...

## కాంగ్రెస్, బిజెపిలను ప్రజలను నమ్మేస్థితి లేదు

- అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కే పట్టం కట్టాలి
- మరోమారు ఎమ్మెల్యేగా సేవలందిస్తా
- కరీంగనర్ ప్రచారంలో మంత్రి గంగుల



**కరీంనగర్, నవంబర్ 7 (సమ సమాజం):** బీజేపీ కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. రానున్నది కెసిఆర్ బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. అభివృద్ధి చేసిన వారికే ఓటు వేయండితనను గెలిపించి అసెంబ్లీకి పంపిస్తే కరీంనగర్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని

4వ పేజీలో...

## భారతీయ జనతా పార్టీ12 మంది అభ్యర్థులతో నాలుగో జాబితా విడుదల



**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** భారతీయ జనతా పార్టీ12 మంది అభ్యర్థులతో నాలుగో జాబితాను ప్రకటించింది. ఇప్పటికే మూడు విడుతలుగా 88 మందిని ఖరారు చేసిన విషయం తెలిసిందే. దీంతో మొత్తం 100 స్థానాల్లో అభ్యర్థులను బరిలో నిలిపింది. మరో 19 స్థానాలు పెండింగ్‌లో ఉండగా.. వాటిలో 7 సీట్లు జనసేనకు కేటాయించింది. నామినేషన్ల గడువు మరో మూడు రోజుల్లో ముగియనున్నప్పటికీ ఇంకా పూర్తిస్థాయిలో అభ్యర్థులను ప్రకటించకపోవడం గమనార్హం.

### కుంట్లూరు మైనారిటీ గురుకులం స్కూల్‌లో దారుణం

# ఆలస్యంగా వెలుగులోకి బాలిక మృతి

## ప్రిన్సిపాల్, నర్సు నిర్లక్ష్యం కారణంగానే !

- అనుమానాస్పద మృతిగా బాలిక మరణం
- ఆలస్యంగా వెలుగు చూసిన వైనం
- జ్వరంతో బాదపడ్డ బాలిక, పారాసెటమాల్‌తో సరిపెట్టిన నర్సు
- అపస్మారక స్థితిలో చేరుకునే వరకు హాస్టల్‌లోనే ట్రీట్‌మెంట్
- సిబ్బంది నిర్లక్ష్యం ఓ నిండు ప్రాణి బలి
- కూతురి అకస్మిక మృతి కారణంగా తల్లిదండ్రుల ఆందోళన
- ప్రిన్సిపాల్‌పై వరుస ఆరోపణలు
- గతంలో ప్రిన్సిపాల్‌పై తల్లిదండ్రుల ఫిర్యాదులు





**రంగారెడ్డి, నవంబరు 7 (సమ సమాజం):** కుంట్లూరు పరిధిలో మైనారిటీ గురుకుల పాఠశాల లో ఇటీవల ఓ బాలిక అనుమానాస్పద మృతి చెందింది. బాలిక మృతి ఆలస్యంగా వెలుగులోకి రావడంతో పెను సంచనలంగా మారింది. గతంలో స్కూల్ ప్రిన్సిపాల్ పై పలు ఆరోపణలు ఉండటంతో అనేక అనుమానాలు తావిస్తున్నాయి. నర్సు నిర్లక్ష్యం కారణంగానే బాలిక మృతి జరిగిందని, సకాలంలో ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ జరిగి ఉంటే ఇలా జరిగేది కాదని బాధిత బందువులు ఆరోపిస్తున్నారు. వివరాలలోకి వెళితే కంబాలా పూర్ గ్రామం, వనపర్తి జిల్లాకు

4వ పేజీలో...

## కరెంటుపై కట్టుకథలు చెప్పడం మానుకోండి

### కవిత



**నిజామాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** కరెంటు సరఫరాపై కట్టుకథలు చెప్పడం మానేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఎమ్మెల్సీ కవిత సూచించారు. పెద్దపల్లిలో ఎన్టీపీసీ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా తెలంగాణకు ప్రధాని మోదీ ప్రభుత్వం నిరంతరాయంగా విద్యుత్తు సరఫరా చేస్తున్నదంటూ కిషన్ రెడ్డి సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్)లో చేసిన పోస్టుపై కవిత స్పందించారు. తెలంగాణ విద్యుత్తు పీక్ డిమాండ్ 15,500 మెగావాట్లుగా ఉంటే ఎన్టీపీసీ ద్వారా తెలంగాణకు కేవలం 680

4వ పేజీలో...

# సిఎంతో అన్ని ఇబ్బందులే

### నేను పరాయి వాడికి కాదు : ఈటల రాజేందర్



**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో 15 సంవత్సరాలు ఉన్నానని.. తాను పరాయి వాడిని కాదని.. ఈ నియోజకవర్గ బిడ్డనేనని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ తెలిపారు. గజ్వేల్ ప్రజలకు ఏ అవసరమైనా వస్తే ఎప్పుడైనా కలిశారా? అని ప్రశ్నించారు. ఫామ్ హౌస్‌లో ముఖ్యమంత్రి ఉంటే చుట్టూ ప్రక్కల గ్రామాలు తీవ్ర ఇబ్బందికి గురయ్యాయన్నారు. సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్‌కి వస్తున్నారంటే రోడ్డు పక్కన కంకులు, జామకాయలు అమ్ముకునే వారికి కూడా ఇబ్బందేనని ఈటల పేర్కొన్నారు.

# ఉమ్మడి నల్లగొండలో రెడ్ల ఆధిపత్యం

## తొలిసారి పోటీలో హల్‌చల్ చేస్తున్న బిసివర్గాలు

**నల్గొండ, నవంబర్ 7 (సమ సమాజం):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో తిరిగి పట్టు సాధించాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. మహామహులంతా ఇక్కడ రంగంలో ఉన్నారు. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి రెడ్డి సామాజిక వర్గం అగ్రనేతలు బరిలిలో ఉన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, జానారెడ్డి తనయుడు పోటీలో ఉన్నారు. దీంతో కాంగ్రెస్ రెడ్లు, ఇతర పార్టీల్లోని బీసీ అభ్యర్థులకు నడుమ పోటీ రసవత్తరం కానుంది. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్?, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, నుంచి బలమైన బీసీ క్యాండిడేట్లు బరిలో దిగడంతో ఆయా నియోజకవర్గాల్లో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ముఖ్యంగా బీఆర్ఎస్ తిరుగుబాటు అభ్యర్థులు ఉన్న నల్గొండ, సూర్యాపేట నియోజకవర్గాల్లో త్రిముఖ పోటీ నెలకొంది. వట్టె జానయ్య, పిల్లి రామరాజు యాదవ్ వల్ల బీఆర్ఎస్‌కు నష్టం జరుగుతుందని కాంగ్రెస్ సర్వేలు చెప్తుండగా, పార్టీ నుంచి వాళ్లు వెళ్లిపోవడం వల్ల తమకే మేలు జరుగుతుందని బీఆర్ఎస్ సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేటతో పాటు ఎంపీలు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నేత జానారెడ్డి, గొంగిడి సునీత ఇలాకాల్లో బీసీ క్యాండేట్లు తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయా పార్టీల్లోనే క్యాడర్ సైతం సామాజిక వర్గాల వారీగా చీలిపోవడంతో అగ్రనేతలకు టెన్షన్ మొదలైంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ గ్రనేతల ఆధిపత్యం నడుస్తున్న నియోజకవర్గాల్లో బీసీ లీడర్లు తలపడుతుండడం ఆసక్తిగా మారింది. నాగార్జున సాగర్‌లో జానారెడ్డి కొడుకు జయవీర్ రెడ్డితో సిట్టింగ్ ఎమ్మెల్యే నోముల భగత్, కోదాడలో ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి భార్య పద్మావతితో మరో సిట్టింగ్ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పోటీ పడుతున్నారు. ఎంపీ కోమటి రెడ్డి పోటీ చేస్తున్న నల్గొండలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తరఫున పిల్ల రామరాజు యాదవ్, బీజేపీ నుంచి గౌడ సామాజిక వర్గానికి చెందిన మాదగాని శ్రీనివాస్ గౌడ్ బరిలో దిగారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్‌పై బీఎస్పీ నుంచి వట్టె జానయ్య యాదవ్, ఆలేరులో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై బీజేపీ నుంచి మున్నూరుకాపు వర్గానికి చెందిన పడాల శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి యాదవ వర్గానికి చెందిన బీర్ల ఐలయ్య పోటీకి దిగారు. బీసీ అభ్యర్థుల పోటీ కారణంగా ఆ వర్గం ఓట్లు చీలే అవకాశం ఉండడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. ఐదు నియోజకవర్గాల్లో యాదవ, గౌడ సామాజిక వర్గంతో పాటు మున్నూరు కాపు ఓటర్లు ఎక్కువగా ఉన్నారు. దీంతో ఈ ప్రభావం ఎవరి పైన పడుతుందో తె లుసుకునేందుకు ఆయా పార్టీలు సర్వేలు చేయిస్తున్నాయి. ఏవర్గం ఓటర్లు ఎవరి వైపు మొగ్గుచూపుతున్నారు.. అసలు బీసీ అభ్యర్థుల పోటీ పైన ప్రజల స్పందన ఎలా ఉంటుందన్న ఆసక్తి నెలకొంది. అగ్రనేతలకు ధీటుగా బీసీ క్యాండిడేట్లు ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించడంతో పాటు ప్రచార రథాలు, బైక్ ర్యాలీలతో హోరెత్తిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో అన్ని వర్గాల ప్రజలను ఆ కట్టుకునేవిధంగా పోస్టులతో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. నల్గొండ, ఆలేరులో అభ్యర్థులు పల్లె నిద్ర కూడా చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో తమ పర్యటన అనంతరం ప్రజల్లో జరుగుతున్న చర్చ గురించి ఎప్పటికప్పుడు సమాచారం సేకరిస్తున్నారు.

# ఈసారి తెలంగాణ బరిలో కొత్త ముఖాలు ఇవే

**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** ప్రస్తుత రోజుల్లో ఎన్నికల్లో పోటీ అంటే ఆషా మాషీ వ్యవహారం కాదు. సర్పంచ్ ఎన్నికల్లోనే కోట్లు ఖర్చు చేస్తున్న ఈ రోజుల్లో ఇక ఎమ్మెల్యేగా పోటీ చేయటమంటే మామూలు వ్యవహారం కాదు.ఆర్థిక, అంగ బలాలతో పాటు సామాజికవర్గం, పరపతి, ఇతరత్రా అంశాలు అనేకం గెలుపు ఓటములను ప్రభావితం చేస్తాయి. అందుకే ప్రధాన రాజకీయ పార్టీలు ఒకసారి గెపుపొందిన వారినే మళ్లీ మళ్లీ బరిలో దింపుతుంటాయి. ఇదే సమయంలో కొందరికి తొలిసారి టికెట్లు ఇస్తాయి. ఇప్పుడు తెలంగాణనే చూస్తే.. బీఆర్ఎస్ నుంచి నలుగురు, కాంగ్రెస్ నుంచి 25 మంది, బీజేపీ నుంచి 18 మంది అవకాశం దక్కించుకుని ఆత్మవిశ్వాసంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నారు. అయితే వీరి ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. ఇప్పటికే రాజకీ యాల్లో ఉండి ఎన్నికల్లో పోటీచేసిన వారికి అనుభవం ఎంతగానో ఉపయోగపడు తుంది. పార్టీల బలంతోపాటు కొత్తగా పరిచయం చేసుకోవాల్సిన అవసరం ఉండదు. పోటీలో ఎదురయ్యే సమస్య లు, ఆటుపోట్లు, లోపాలు, లొసుగులు తెలుస్తాయి. ముఖ్యంగా పోల్ మేనేజ్‌మెంట్‌లో వనరులను ఎలా ఉపయోగించుకోవాలో అనేవాటిపై మంచి అవగాహన ఉంటుంది. కొత్త అభ్యర్థులు వీటన్నిం టినీ కొత్తగా ఆరంభించాల్సిందే. వీరికి అధిష్ఠానం అండ ఉన్నా... క్షేత్రస్థాయి శ్రేణుల సహకారం అత్యంత అవసరం. ముఖ్యంగా ద్వితీయ స్థాయి నాయకులు, వారి పరిధిలో ఉండే కార్యకర్తల నమ్మకాన్ని చూరగొంటేనే ప్రజల్లోకి సాఫీగా వెళ్లడానికి సాధ్యమవుతుంది. ఈమేరకు అభ్యర్థుల్లో చాలామంది తాము టికెట్లు ఆశిస్తున్న నియోజకవర్గాల్లో ముందే ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే... పార్టీలో గతంలో పోటీ చేసిన అభ్యర్థులు, ఇతర ఆశావహుల నుంచి అసంతృప్తి ఉండగా... వారి మద్దతు సమీకరించడానికి ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ప్రత్యర్థులు బలమైన వారు కావడంతో వారిని ఢీకొనడానికి సర్వశక్తులు కూడగట్టుకుంటున్నారు. ఉదాహరణకు... పాలకుర్తిలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుపై పోటీ చేస్తున్న యశస్విని(కాంగ్రెస్) తనను తాను నిరూ పించుకోవడానికి శ్రమిస్తున్నారు. సిర్పూర్‌లో ఎమ్మెల్యే కోనప్ప బలమైన అభ్యర్థిగా ఉండగా... అక్కడ బీఎస్పీ తరఫున పోటీ చేస్తున్న ప్రవీణ్‌కుమార్ బలం పొందేందుకు సర్వశక్తులు కూడగట్టు కుంటున్నారు. బీఎస్పీ తరఫున కేడర్‌ను పెంచుకోవడంతోపాటు వారి ద్వారా ప్రచారం నిర్వహించి, ఓటర్లను ఆకట్టుకోవడానికి ఆయన కృషి చేస్తున్నారు.ఇక, రాష్ట్రంలోని అధికార పార్టీ తరఫున తొలిసారి పోటీ చేసే అవకాశం కొద్దిమందికే వచ్చింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి లాస్యనందిత, ఖానాపూర్ నియోజకవర్గం నుంచి భూక్యా జాన్సన్, కోరుట్ల నుంచి డాక్టర్ సంజయ్, ములుగు నుంచి భాగ్యజ్యోతి పోటీ చేస్తున్నారు.కాంగ్రెస్: కాంగ్రెస్ పార్టీ ఈసారి ఎక్కువ మందికి తమ అదృష్టాన్ని పరీక్షించుకునే అవకాశమిచ్చింది. ఇప్పటివరకు టికెట్లు పొందిన వారిలో రావి శ్రీనివాస్ (సిర్పూరు), అజ్మీరా శ్యామ్ నాయక్ (ఆసిఫా బాద్), కంది శ్రీనివాస్‌రెడ్డి(ఆదిలాబాద్), వెడ్మ బొజ్జు(ఖానాపూర్), ఎం.సునీల్‌కుమార్ (బాల్కొండ), వొడితల ప్రణవ్(హుజూరాబాద్), మైనంపల్లి రోహిత్‌రావు(మెదక్), బండి రమేశ్(కూకట్‌పల్లి), కస్తూరి నరేందర్ (రాజేంద్రనగర్), మెగిలి సునీత(గోషామహల్), సీహెచ్. పర్ణిక (నారాయణపేట), అనిరు ధ్‌రెడ్డి(జడ్చర్ల), వారిటి శ్రీహరి(మక్తల్), రఘువీర్‌రెడ్డి(నాగార్జునసాగర్), వెన్నెల(కంటోన్మెంట్), మామిడాల యశస్విని (పాలకుర్తి), మురళీ నాయక్(మహబూబాబాద్), నాయిని రాజేందర్ రెడ్డి (వరంగల్ పశ్చిమ), కేఆర్ నాగరాజు(వర్ధన్నపేట), పరమేశ్వర్‌రెడ్డి(ఉప్పల్), నీలం మధు(పటాన్‌చెరు), పి.శ్రీనివాస్(కరీంనగర్), మేఘారెడ్డి(వనపర్తి), డాక్టర్ మట్టా రాగమయి(సత్తుపల్లి), మాలోత్ రాందాస్(వైరా) ఉన్నారు. బీజేపీ లో తొలిసారి... రాణి రుద్రమదేవి(సిరిసిల్ల), వి.మోహన్‌రెడ్డి(బోధన్), పి.రాకేశ్‌రెడ్డి(ఆర్మూర్), దినేశ్(నిజామాబాద్ గ్రామీణ), భోగ శ్రావణి(జగిత్యాల), కందుల సంధ్యారాణి(రామగుండం), సంగప్ప (నారాయణఖేడ్), పూసరాజు (ముషీరాబాద్), మిథున్ కుమార్ రెడ్డి(మహబూబ్‌నగర్), దశమంతరెడ్డి (జనగామ), కుంజ ధర్మారావు (భద్రాచలం), రామలింగేశ్వరరావు (సత్తుపల్లి), బాలరాజు(పినపాక), రవికుమార్ (పాలేరు), అశ్వత్థామరెడ్డి (వనపర్తి), రామచంద్ర రాజనర్సింహా (జహీరాబాద్), పడాల శ్రీనివాస్ (ఆలేరు), డా.కె.ప్రసాదరావు (పరకాల) టికెట్లు పొందారు.

# కిలో గోధుమ పిండి రూ.27.50

**న్యూఢిల్లీ, నవంబర్ 7 (సమ సమాజం):** దీపావళి పండగకు ముందు కిలో గోధుమ పిండి రూ.27.50కే అందించే పథకాన్ని కేంద్రం ప్రారంభించింది. 'భారత్ ఆటా' పేరుతో నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్, కేంద్రీయ భండార్ సంస్థలకు చెందిన 800 మొబైల్ వ్యానులు, 2 వేల విక్రయ కేంద్రాల ద్వారా ఈ గోధుమ పిండి విక్రయాలు దేశవ్యాప్తంగా అందుబాటులోకి వస్తాయని కేంద్ర ఆహార శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో.. 100 'భారత్ ఆటా' మొబైల్ వ్యాన్లను జెండా ఊపి ప్రారంభించారు.




# గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే : మంత్రి జగదీశ్‌రెడ్డి




**సూర్యాపేట, నవంబర్ 7 (సమ సమాజం):** గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డిఅన్నారు. సూర్యాపేటలో మంత్రికి మద్దతుగా తండాలకు తండాలు ఏకగ్రీవమవుతున్నాయి. తాజాగా సూర్యాపేట రూరల్ మండలం రేఖ్యానాయక్ తండా వాసులు మా బ్రతుకులను బాగు చేసిన మంత్రితోనే మా పయనం అంటూ ఏకగ్రవంగా తీర్మానించారు. గ్రామస్తుల కోరిక మేరకు తండాకు వెళ్లిన మంత్రికి తండావాసులు మంగళ హారతులతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్, బీజేపీలు గిరిజనులను ఓటు బ్యాంకుగానే చూసాయి తప్పా, వారి బాగోగులను ఏనాడూ పట్టించుకోలేదన్నారు. సీఎం కేసీఆర్ గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవాన్ని కల్పించి వారి గోస తీర్చారన్నారు. గిరిజన గ్రామాల్లో స్వయం పాలనను అందించిన గొప్ప మనసున్న నేత సీఎం కేసీఆర్ అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. గిరిజన తండాల్లో రోడ్లు, మంచి నీటి వసతులను కల్పించడంతోపాటు పంచాయతీలకు పక్కా భవనాలను నిర్మించామన్నారు. బీఆర్ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అన్నారు. తనను తండాకు పిలిచి ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన తండా వాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్‌లో ఇంకా ఆ మూడు స్థానాలపై సస్పెన్స్



**హైదరాబాద్,నవంబర్ 7 (సమ సమాజం):** బిఆర్ఎస్‌లో ఇంకా ఆ మూడు స్థానాలపై సస్పెన్స్ వీడలేదు. గోషామహల్, నాంపల్లి, అలంపూర్ అభ్యర్థులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆగస్టు 21న ప్రకటించిన బీఆర్ఎస్ జాబితాలో సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంనే అభ్యర్థిగా సీఎం కేసీఆం ప్రకటించారు. ఆ తర్వాత అలంపూర్ అభ్యర్థిపై గులాబీ బాస్ మనసు మార్చుకున్నారు. పార్టీ అధినేత అబ్రహంకు బిఫాం ఇవ్వకుండా పక్కన పెట్టేసారు. అబ్రహం స్థానంలో విజయుడు పేరును ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి ప్రతిపాదించారు. ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి ఒత్తిడితో సిట్టింగ్ ఎమ్మెల్యే టికెట్ కట్ చేయాలని నిర్ణయించుకున్నారు. అబ్రహం స్థానంలో స్థానిక నేత విజయుడికి టికెట్ ఇవ్వాలని కేసీఆర్ నిర్ణయించారు. బీఫామ్ కోసం పార్టీ పెద్దలపై సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహం ఒత్తిడి చేస్తున్నారు. కాగా అబ్రహంను ప్రగతి భవన్ పెద్దలు బుజ్జగిస్తున్నారు. నేడో.. రేపో విజయుడికి బీఫామ్ అందించే అవకాశం ఉన్నట్లు సమాచారం. మిగిలిన నాంపల్లి, గోషామహల్ అభ్యర్థులపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆ రెండు నియోజకవర్గాలకు ఇప్పటివరకు ముఖ్యమంత్రి అభ్యర్థులను ప్రకటించలేదు. ఆ రెండు నియోజకవర్గాల్లో ఎంఐఎంకు మేలు చేసేలా బీఆర్ఎస్ ఫ్రెండ్లీ పోటీ చేయనుంది. దానికి ప్రతిగా జూబ్లీహిల్స్ రాజేంద్రనగర్‌లో బీఆర్ఎస్‌కు లాభం జరిగేలా ఎంఐఎం పోటీ ఉంటుంది. ఇన్నాళ్లు ఎంఐఎం నిర్ణయం కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎదురు చూశారు. ఎంఐఎంతో ఫ్రెండ్లీ పోటీపై చర్చలు కొలిక్కి వచ్చాయి. గోషామహల్‌కు నంద కిషోర్ బిలాల్, నాంపల్లికి ఆనంద్ గౌడ్ పేర్లను కేసీఆర్ దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. ఈరోజో రేపో వారికి బి ఫామ్ లు అందించే అవకాశం ఉన్నట్లు తెలియవచ్చింది.

# చంద్రబాబుకు కొనసాగుతున్న చికిత్స



**హైదరాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మంగళవారం ఉదయం ఎల్వీప్రసాద్ ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రస్తుతం చంద్రబాబుకు ఎల్వీప్రసాద్ వైద్యులు కంటికి శస్త్ర చికిత్స చేస్తున్నారు. నిన్న(మంగళవారం) ఏఐజీ ఆస్పత్రిలో టీడీపీ అధినేతకు వైద్యులు చర్మ సంబంధిత పరీక్షలు నిర్వహించారు. కాగా.. రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి బెయిల్‌పై విడుదలైన అనంతరం చంద్రబాబుకు వైద్య పరీక్షలు అవసరం వైద్యులు సూచించడంతో ఆ తరువాతి రోజు టీడీపీ అధినేత హైదరాబాద్‌కు వచ్చారు. రెండు రోజుల పాటు ఏఐజీ ఆస్పత్రిలో టీడీపీ చీఫ్ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఎల్వీ ప్రసాద్‌కు వెళ్లగా బాబుకు వైద్యులు కంటికి సంబంధించిన పరీక్షలు చేశారు. ఈరోజు బాబు కంటికి శస్త్ర చికిత్స చేస్తామని వైద్యులు తెలిపారు. అలాగే నిన్న మరోసారి ఏఐజీ ఆస్పత్రికి వెళ్లిన చంద్రబాబుకు అక్కడి వైద్యులు చర్మ సంబంధిత పరీక్షలు చేశారు. ప్రస్తుతం నేడు ఎల్వీప్రసాద్ ఆస్పత్రిలో చంద్రబాబు కంటి శస్త్ర చికిత్స కొనసాగుతోంది. జూన్‌లో ఎడమ కంటికి చంద్రబాబు సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే.

# ఏపీ సౌతిండియా బీహార్‌గా మారుతుంది : నారా లోకేష్



**అమరావతి, నవంబర్ 7 (సమ సమాజం):** ఏపీ సౌతిండియా బీహార్‌గా మారుతోందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ వ్యాఖ్యలు చేశారు. మంగళవారం గవర్నర్‌తో భేటీ అనంతరం లోకేష్ మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు సహా టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెడుతున్నారని వివరించామన్నారు. ఆధారాల్లేకుండా రోజుల తరబడి జైళ్లల్లో ఉంచుతున్నారన్నారు. 260 కేసులు సీనియర్ నేతలపై పెట్టారని.. టీడీపీ కార్యకర్తలు, సానుభూతి పరులపై 60 వేల కేసులు పెట్టారని అన్నారు. చంద్రబాబుపై ఆధారాల్లేకుండా తప్పుడు కేసులు పెట్టారని గవర్నర్‌కు వివరించామన్నారు. జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌ను ఏపీలోకి రాకుండా ఎలా అడ్డుకున్నారో గవర్నర్‌కు వివరించినట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలపైనే కాకుండా వివిధ వర్గాలకు చెందిన వారిని ఎలా వేధిస్తోన్నారో వివరించామన్నారు. న్యాయ వ్యవస్థపై వైసీపీ చేసిన దాడులు.. 17-ఏ అంశాన్ని పట్టించుకోకుండా చంద్రబాబును ఏ విధంగా అరెస్ట్ చేశారోననే అంశాన్ని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన చెప్పారు. భయం తమ బయోడేటాలో లేదన్నారు. అడ్డొస్తే తొక్కుకుంటూ పోతామని.. సైకోను ఎదుర్కొవడానికి ఏం ప్రిపరేషన్ ఉంటుందని అన్నారు. ప్రజలే యుద్ధం చేయడానికి ప్రిపేర్డుగా ఉన్నారన్నారు. చంద్రబాబు బెయిల్ పిటిషన్లపై క్లారిటీ వచ్చాక.. భవిష్యత్ కార్యాచరణ ఫిక్స్ చేస్తామని తెలిపారు. రేపు ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు నేతృత్వంలో సీఈఓను కలువనున్నట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై వివరిస్తామన్నారు. రూ.150 కోట్లను అడ్వాన్స్ రూపంలో చెల్లించినట్టు వైసీపీ ఖాతాలో ఉందన్నారు. ఆ పార్టీకి ఇంకేం ఖర్చుల్లేవంట.. అడ్వాన్స్ రూపంలో చేసిన చెల్లింపులు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. సీఎం జగన్ దొంగోడని.. దొంగోడు పేరుతో దొంగ ఓట్లు ఎందుకుండవ్ అని అన్నారు. 35 కేసుల్లో జగన్ నిందితుడన్నారు. సొంత బాబాయ్ వైఎస్ వివేకాను హత్య చేసిన వ్యక్తి సీఎం జగన్ అని విరుచుకుపడ్డారు. జనసేనతో ఇప్పటికే సంప్రదింపులు జరిపామని... త్వరలో మేనిఫెస్టో విడుదల చేస్తామన్నారు. కరవుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తాగునీటి సమస్య కూడా ఉందన్నారు. ఈ సమస్యలపై జనసేనతో కలిసి ప్రజా ఉద్యమం చేపడతామని నారా లోకేష్ పేర్కొన్నారు.

# ఇక ఫోన్ నంబర్ లేకున్నా కూడా వాట్సాప్ !




**న్యూ ఢిల్లీ, నవంబర్ 7 (సమ సమాజం):** వాట్సాప్ ఖాతా ఫోన్ నంబర్‌తో అనుసంధానమై ఉంటుంది. ఒకవేళ ఆ ఫోన్ నంబర్ యాక్టివ్ లేకపోతే, ఫోన్ ఎక్కడైనా పోతే.. దాంట్లో ఉన్న వాట్సాప్ ఖాతాను కూడా యూజర్ కోల్పోయినట్టే. ఈ సమస్యను తొలిగించేందుకు ఫోన్‌నంబర్ అవసరం లేకుండా వాట్సాప్ సేవల్ని పొందే కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు కంపెనీవర్గాలు తెలిపాయి. ఫోన్ నంబర్‌తో కాకుండా యూజర్ల ఈ-మెయిల్ వెరిఫికేషన్‌తో వాట్సాప్ ఖాతాను అనుసంధానం చేసే ప్రక్రియపై కంపెనీ పరీక్షలు నిర్వహిస్తున్నట్టు సమాచారం. వాట్సాప్ లేటెస్ట్ అప్‌డేట్‌తో మరిన్ని ఫీచర్స్, గోప్యతపై మెరుగైన పద్ధతుల్ని తీసుకురాబోతోంది.

# రైతుల ఆత్మహత్యలు పెరిగిందే కాంగ్రెస్ పాలనలోనే

## ఎంపీ నామ నాగేశ్వరరావు



**అశ్వారావుపేట, నవంబర్ 7 (సమ సమాజం):** భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..13వతేదీన తెలంగాణా ముఖ్యమంత్రి కేసీఆర్ అశ్వారావుపేట గెలుపు కోసం నియోజకవర్గ కేంద్రమైన దమ్మపేటలో ఆశీర్వాదా సభ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారన్నారు. 12 గంటలకు సభ ప్రారంభం కానున్నదని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటికే 5 నియోజకవర్గంలో సభలు పూర్తయ్యాయని, ఆ సభలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు తండోపతడలుగా వచ్చారన్నారు. అంతేకాకుండా.. 'తెలంగాణ రాష్ట్ర సాధించిన నాయకుడు కేసీఆర్. ప్రజలు పది సంవత్సరాలు కేసీఆర్ పాలన చూసి ఈ సారి కూడా అధికారం ఇవ్వడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. దేశ వ్యాప్తంగా కేసీఆర్ పెట్టిన రైతు బంధు సంక్షేమ పథకం వైపు చూస్తున్నారు. ఒక్క రైతులకే లక్ష కోట్లా రూపాయలు రైతుల అకౌంట్ లో వేయడం జరిగింది. 24 గంటలు రైతులకు ఉచిత విద్యుత్. రైతు బీమా ఇలా ఎన్నో పథకాలు కేసీఆర్ చేశారు కళ్యాణి లక్ష్మీ. షాది ముభరక్ ఎలా ఎన్నో సంక్షమ పథకాలు తెలంగాణ ముఖ్యమంత్రి కే సాధ్యమయ్యాయి.. 2016 పెన్షన్ నుండి 5016 మా తెలంగాణ రాష్ట్రంలో పామ్ ఆయిల్ ని ప్రోత్సహించిది కేసీఆర్ మాత్రమే. నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో 15 ఫ్యాక్టరీ లకు శంకుస్థాపన.. కాంగ్రెస్ 6 గ్యారంటీలను. మాయమాటలు మోసపురిత మాటలు నమ్మాల్సిన వసరం లేదు. రైతుల ఆత్మహత్య పెరిగిందే కాంగ్రెస్ పాలనలో తాగు సాగు నీరు లేనిది మీ కాంగ్రెస్ పాలనలోనే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ సమస్యలు పై పార్లమెంట్ లో ప్రస్తావించలేదు. తెలంగాణా వ్యతిరేకి రాహుల్ గాంధీ. కాంగ్రెస్ పార్టీ ని తెలంగాణ నుండి పరదరోలిసిన అవశక్యత ఉంది అప్పుడే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది..' అని ఆయన వ్యాఖ్యానించారు.

# ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో కేసీఆర్ విఫలం

## కేసీఆర్ పాలనలో తెలంగాణ నవ్వుల పాలు: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**జగిత్యాల,నవంబర్ 7 (సమ సమాజం):** : జగిత్యాల జిల్లా కేసీఆర్ పాలనలో తెలంగాణ నవ్వుల పాలైందన్నారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఇవాళ అట్టహాసంగా భారీ అనుచర గణం పార్టీ శ్రేణులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడంలో కేసీఆర్ విఫలమయ్యారన్నారు. బలిదానాలతో తెలంగాణ ఏర్పడిందని..ఉద్యమ నాయకుడిగా గుర్తింపు పొందిన కేసీఆర్ కు రాష్ట్ర ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారని, ఉద్యమ ఆశయాలను నెరవేర్చడంలో కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. అంతేకాకుండా.. 'బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ప్రత్యామ్నాయంగా ఉంది. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రథమ లక్ష్యం. ఉచిత విద్య వైద్యం ఉపాధి వంటివి కేసీఆర్ పాలనలో మెరుగుపడలేదు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా టీఎడీఏ పీ ఆర్ సి సంగతి తర్వాత ఒకటో నెల వేతనాలు వస్తే అదే చాలు అన్నట్లుగా విసిగి వేసారి ఉన్నారు. రైతుబంధు పేరు చెప్పి రైతుల నోరు నొక్కుతున్నారు. రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీలన్ని ఎత్తివేశారు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నిండా ముంచుతున్నారు. స్వయం ఉపాధి పథకాలను నిలిపివేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో రాష్ట్రం అప్పుల పాలైంది. కాళేశ్వరంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో భాగస్వామ్యం గా ఉన్న ఏ అధికారులను నాయకులను వదిలిపెట్టం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేస్తాం' అని జీవన్ రెడ్డి అన్నారు.

# డబ్బు, కమీషన్ల కోసమే మేడిగడ్డ ప్రాజెక్టును కట్టారు

## తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ○ టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శ



**జయశంకర్ భూపాలపల్లి,నవంబర్ 7 (సమ సమాజం):** రాష్ట్ర ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టును డబ్బు, కమీషన్ల కోసం తొందరగా పూర్తి చేయడం వల్లనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం విమర్శించారు.అందుకే బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజాస్వామ్య తెలంగాణను ఏర్పాటు చేసేందుకే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్‌ను ఓడించకపోతే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని.. ఓడించగలిగితేనే భవిష్యత్‌లో పురోగతినే ఉంటుందని కోదండరాం అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కోదండరాం మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజీ గురించి నిపుణుల కమిటీలు చెప్పిన విషయాలు తప్పని చెప్పే రాష్ట్ర ప్రభుత్వం.. అసలు జరిగిన విషయం చెప్పక పోవడమే చోద్యంగా ఉందన్నారు. చిత్తశుద్ధి ఉంటే వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని కోదండరాం డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించినపుడు.. 7వ బ్లాక్‌లో 20 పియర్, బ్రిడ్జ్ కుంగిపోయి గేట్ వంగి పోయి కనబడినట్లు తెలిపారు. బ్లాక్ మొత్తం 10 మీటర్ల లోతు నుంచి బేస్ ఏర్పాటు చేసి పియర్లు నిర్మించారని, దానివల్ల మొత్తం బ్లాక్ కొత్తగా నిర్మాణం చేపట్టవలసి వస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిపుణులు ఏమీ చూడకుండానే నష్టం వాటిల్లిందని చెప్పారని బ్రిడ్జ్‌కు ఉన్న రెండు పలకల మధ్య ఏర్పడిన ఖాళీ స్థలం నుంచి చూస్తే ఏం తెలుస్తుందని అధికారులు అనడం సరికాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కట్టిన ప్రాజెక్టులు, డ్యామ్‌లు పటిష్ఠంగా ఉన్నాయని.. కానీ నాలుగేళ్లకే మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోయిందని పేర్కొన్నారు. రూ.లక్షల కోట్ల ప్రజాధనం వృధా చేసిన కారకులు ఎవరో గుర్తించి శిక్షించాలని.. నిపుణులతో కూడిన జ్యుడీషియరి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టాలని కోదండరాం డిమాండ్ చేశారు. తెలంగాణలో బీఆర్ఎస్ నిరంకుశ పాలన అంతం కావడానికి తెలంగాణ జన సమితి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడం జరిగిందని కోదండరాం తెలిపారు. కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న క్రమంలో ఆ పార్టీకి తమ తరఫున 6 ప్రతిపాదనలు ప్రతిపాదించామని అన్నారు. అందుకు ఆ పార్టీ ఒప్పుకుందని చెప్పారు. విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలిఉపాధి ఉద్యోగ కల్పన జరగాలి. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ప్రకారం కొత్త ఉద్యోగాలు ఇవ్వాలి.చిన్న సూక్ష్మ కుటీర పరిశ్రమలకు తోడ్పాటు అందించాలి.కౌలు రైతులకు ఆదాయ భద్రత కల్పించాలి.రాజ్యాంగం ప్రకారం పాలన జరగాలి.ఉద్యమ కారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి. ఈ అరు ప్రతిపాదనలు ప్రతిపాదించగా కాంగ్రెస్ అధిష్ఠానం ఒప్పుకుందని కోదండరాం తెలిపారు. తెలంగాణలో ఈ పాలన అంతం కావడానికి ప్రజలు చైతన్యం కావాలని విజ్ఞప్తి చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డపై వాస్తవ సమాచారం ప్రభుత్వం ఇంకా కమిటీకి ఇవ్వలేదని.. కేసీఆర్ పాలన కాళేశ్వరం ప్రాజెక్ట్ చూస్తే తెలుస్తుందన్నారు. కాగా కొన్ని రోజుల క్రితం కాళేశ్వరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వంతెన కొంతమేర కుంగిపోవడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. దీంతో మేడిగడ్డ ఆనకట్టకు సంబంధించి పనులు, మరమ్మతులపై ఎల్ అండ్ టీ సంస్థ ప్రతినిధులు దృష్టి సారించారు. బ్యారేజీలోని దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతులకు అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే కాళేశ్వరం జలశాయంలోని అన్ని బ్యారేజిలు ఖాళీ అయ్యాయి. బ్యారేజిలో నీటి నిల్వ తగ్గింపు చేసిన అధికారులు.. ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీటిని ఏడో బ్లాక్?కు తాకకుండా మళ్లింపు చేస్తున్నారు. పై నుంచి 26వేల500 క్యూసెక్కుల ప్రవాహం రాగా.. 57గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 10 రోజులుగా గేట్లను ఎత్తివేస్తున్న అధికారులు.. దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల బ్యారేజీకి సంబంధించి రెండు పియర్ల వద్ద బుంగలు ఏర్పడడంతో అప్రమత్తమైన ఇంజినీరింగ్ అధికారులు.. తాత్కాలికంగా కట్టడి చేశారు. కొన్ని రోజుల నుంచి 10, 8, 7 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తుండగా ఆదివారం సాయంత్రం ఒక్క గేటుకు పరిమితం చేశారు. దీంతో దిగువకు స్వల్పంగా ప్రవాహం వెళ్లింది. కొన్ని రోజుల క్రితం కాళేశ్వరం మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ వంతెన కొంతమేర కుంగిపోవడం రాజకీయంగా పెద్ద చర్చకు దారి తీసింది. శనివారం రోజు సాయంత్రం భారీ శబ్దంతో బీ-బ్లాకులోని 18, 19, 20, 21 పిల్లర్ల మధ్య వంతెన ఒక అడుగు మేర కుంగిపోయింది. బ్యారేజీ 20వ పిల్లర్ కుంగడంతోనే పైన వంతెన కూడా కుంగి పోయింది.బ్యారేజీ పొడవు 1.6 కిలో మీటర్లు ఉండగా కుంగిన ప్రాంతం మహారాష్ట్రవైపు నుంచి 356 మీటర్ల సమీపంలో ఉంది. నీటి పారుదల శాఖ ఇంజినీర్లు డ్యామ్ పరిసరాల్లో అలర్ట్ ప్రకటించి. మహారాష్ట్ర-తెలంగాణ రాష్ట్రాల మధ్య బ్యారేజీపై రాకపోకలు నిలిపివేశారు. ఒకవైపు మేడిగడ్డ వివాదం ముగియక ముందే కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం(సరస్వతి) బ్యారేజీ దిగువన సీపేజీ(బుంగలు) రావడం అధికారులను ఆందోళనకు గురి చేసింది. ఈ నేపథ్యంలోనే బ్యారేజీకి సంబంధించి బ్లాక్ బి-4లోని 38, 42 పియర్‌ల వద్ద వెంట్ ప్రదేశాలలో సీపేజీ(బుంగలు) రావటం మొదలయ్యాయి. రెండు చోట్ల బుంగలు ఎక్కువగా ఉండటంతో ఇంజినీర్లు తగిన చర్యలు చేపట్టారు. వాటిని అరికట్టేందుకు ముందు జాగ్రత్త చర్యగా రింగ్‌బండ్ వేశారు. దీంతో అధికారులు రెండు చోట్ల రెండు మూడు అంగుళాల మేర సీపేజీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఇసుక తేలకపోవడంతో ప్రమాదం లేదని వారు వివరించారు. పడవల ద్వారా సీపేజీ ఏర్పడిన ప్రాంతాలకు చేరుకొని ఇసుక సంచులతో, బండ రాళ్లతో అడ్డుకట్ట వేశారు. సుమారుగా 2,000 బస్తాలను బుంగలపై వేసిన ఇంకా పరిస్థితి అదుపులోకి రాలేదు.

# ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని

## ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు

**అమరావతి,నవంబర్ 7 (సమ సమాజం):** ఏపీ సీఐడీ తనపై మోపిన ఇసుక కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) అధినేత చంద్రబాబు నాయుడు ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంటే దానిని కూడా తప్పు పట్టడంపై చంద్రబాబు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉచిత ఇసుక ఇవ్వడం కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లిందని, ఉచిత ఇసుక విధానంపై కేబినెట్‌లో ముందు చర్చించలేదంటూ ఎఫ్ఐఆర్‌లో సీఐడీ పేర్కొనడాన్ని చంద్రబాబు వ్యతిరేకించారు. ఆధారాలు లేని కేసులు నమోదు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా ఈ ముందస్తు బెయిల్ పిటిషన్ బుధవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది. ఐఆర్ఆర్ అలైన్‌మెంట్ మార్పు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిటిషన్‌పై విచారణను హైకోర్టు ఈనెల 22కు వాయిదా వేసింది. అడ్వకేట్ జనరల్ విజ్ఞప్తితో విచారణ వాయిదా పడింది. చంద్రబాబు మధ్యంతర బెయిల్‌పై ఉన్నారని కోర్టు దృష్టికి ఏజీ తీసుకొచ్చారు. పీటీ వారెంట్‌పై ఒత్తిడి చేయబోమని ఏజీ చెప్పారు. గతంలో ఉన్న ఉత్తర్వులు కొనసాగుతాయని అన్నారు. వాదనలు విన్న హైకోర్టు ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది.

## స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి తొలగింపు

**అమరావతి,నవంబర్ 7 (సమ సమాజం):** స్టేట్ ఆడిట్ డైరెక్టర్ ఇన్‌చార్జి బాధ్యతల నుంచి ఆర్. హరిప్రకాశ్‌ను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్థిక శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా హరిప్రకాశ్‌ను ఆదేశిస్తూ ఆర్థిక శాఖ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే ఆ శాఖలోని జాయింట్ డైరెక్టర్ విజయభారతికి స్టేట్ ఆడిట్ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# కేంద్రమంత్రి కుమారుడు లంచం డిమాండ్.. వీడియో వైరల్

**భోపాల్, నవంబర్ 7 (సమ సమాజం):** కొద్ది రోజుల్లో ఎన్నికలు జరుగనున్న మధ్యప్రదేశ్‌లో కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ కుమారుడి వీడియో సామాజిక మాధ్యమంలో వైరల్ కావడం రాజకీయ వర్గాల్లో దుమారం రేపింది. మంత్రి కుమారుడు కోట్లాది రూపాయల డబ్బు గురించి మాట్లాడటం అందులో కన్పించింది. దీనిపై వెంటనే విచారణ జరిపి సంబంధిత వ్యక్తులపై తగిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకురాలు సుప్రియా శ్రీనాతే డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి కుమారుడు దేవేందర్ సింగ్ తోమర్ లంచం డిమాండ్ చేయడం, కోట్లాది రూపాయల లావాదేవీల గురించి మాట్లాడటం స్పష్టంగా కనబడుతున్నదని, దీనిని ఈసీ తీవ్రమైన అంశంగా పరిగణించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ అంశంపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు.




# మీరు పడ్డ గోసలను యాది చేసుకోండి

(మొదటి పేజి తరువాయి) అంటూ మభ్యపెడుతున్న దండుపాళ్యం ముఠా మాటలు నమ్మకండి. అట్లాగే మీకోసం యుద్ధం చేసిన బీజేపీని గుర్తుంచుకోండి. రాబోయే ఎన్నికల్లో మీరిచ్చే తీర్పుతో బీఆర్ఎస్ నేతల మైండ్ బ్లాంక్ కావాలె....' అంటూ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ యువకులకు పిలుపునిచ్చారు. ఇచ్చిన మాట మేరకు బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతోపాటు ఏటా జాబ్ క్యాలెండర్ ను ప్రకటిస్తామని హామీ ఇచ్చారు. వయోపరిమితిని సడలించి నిరుద్యోగులకు జరిగిన నష్టాన్ని పూడుస్తామన్నారు. బీసీ నాయకుడే సీఎం అవుతారని ఉద్ఘాటించారు. కేసీఆర్ కు దమ్ముంటే... ఆయన రాజకీయ వారసుడెవరో ఎన్నికల తరువాత ఎవరిని సీఎం చేస్తారో ప్రకటించాలని సవాల్ విసిరారు. కరీంనగర్ లోని 24వ డివిజన్ లో పాదయాత్ర ప్రారంభించిన బండి సంజయ్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ బీజేపీకి ఓటేయాలంటూ అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ? కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా నిన్న నామినేషన్ దాఖలు చేసిన. పాదయాత్ర చేస్తూ ప్రజలను కలుసుకుంటున్న. నిన్న నామినేషన్ కార్యక్రమానికి స్వచ్ఛందంగా యువత వేలాదిగా తరలివచ్చి భారత్ మాతా కీ జై... జై శ్రీరాం అంటూ బీజేపీకి మద్దతు తెలిపారు. ఈ ర్యాలీ చరిత్ర సృష్టించింది. బీజేపీ విజయానికి ఇది సంకేతం. బీఆర్ఎస్ నేతలకు ఈ ర్యాలీని చూసి మైండ్ బ్లాంక్ అయ్యింది. ? ఇప్పుడు పెద్ద ఎత్తున డబ్బులిచ్చి వేల మందిని తీసుకొచ్చి పోటీగా ర్యాలీ నిర్వహించేందుకు బీఆర్ఎస్ నేతలు యత్నిస్తున్నారు. మీరెన్ని చేసినా గెలుపు బీజేపీదే. ఇది నా మాట కాదు.. కేసీఆరే నిర్ణయానికి వచ్చారు. అందుకే బి.ఫాం ఇవ్వకుండా చాలా రోజులు ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థిని తిప్పలు పెట్టిండు. దీనినిబట్టి తీర్పు ఎప్పుడో డిసైడ్ చేశారు. బండి సంజయ్ అవినీతిపరుడు కాదు... ఎక్కడా భూ కబ్జాలు చేయలే. ఎవరినీ ఇబ్బంది పెట్టలే. ఇయాళ బీఆర్ఎస్ నేతల లెక్క లంగ దందా, దొంగ దందాలు చేసేటోడిని వెంటపెట్టుకుని తిరగలే. కమిషన్లు ఇప్పిస్తేనే పోలీస్ స్టేషన్లలో పనులు అయ్యేటట్లు నేను చేయడం లేదన్నారు. నన్ను ఎంపీగా గెలిపిస్తే వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన. అభివృద్ధి చేస్తున్న. కేంద్ర నిధులు తీసుకొచ్చిన. కానీ అభివృది అడ్డుకుంటోందెవరు. రేషన్ కార్డు కూడా ఇయ్యలేనోడు ఎవరు ఆలోచించుకోవాలన్నారు. బండి సంజయ్ పేదల కోసం పోరాడుతున్నడు.



ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతునైన. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పోరాటాలు చేసి సమాజాన్ని ఏకం చేసిన. ఇప్పుడు నేను గెలిస్తే... ఆయనకు ఏకు మేకు అవుతాననే భయంతో కరీంనగర్ కు వందల కోట్లు పంపి నన్ను ఓడించాలని చూస్తున్నడు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. కేసీఆర్ కొడుకు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు. సీఎం కొడుకుగా కాకుంటే ఆయనది బిచ్చపు బతుకే. అయినా సిగ్గు లేకుండా మాట్లాడుతున్నడు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాడట... ఈ 9 ఏళ్లపాటు నువ్వు చేసిందేమిటి ఏ గడ్డి పీకినవ్ ఎందుకు ఉద్యోగాలియ్యలే. జాబ్ క్యాలెండర్ ఎందుకియ్యలే. నిరుద్యోగుల ఉసురు ఎందుకు పోసుకున్నవ్ అసలు మళ్లీ నీ ప్రభుత్వం వస్తే కదా...50 లక్షల మంది నిరుద్యోగులు బీఆర్ఎస్ పార్టీని తరిమి తరిమి కొట్టబోతున్నారని కేసీఆర్ కొడుకుకు అర్థమైంది. అందుకే ప్రతిరోజు మళ్లీ ఛాన్స్ ఇస్తే జాబ్ క్యాలెండర్ ను ఏర్పాటు చేసి ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తానని మాయ మాటలు చెబుతున్నడు. నిరుద్యోగ తమ్ముళ్లారా... ఈ 10 ఏండ్లలో ఉద్యోగాల కోసం మీరు పడ్డ గోసను ఇంకో 23 రోజులు గుర్తుంచుకోండి. మీ కుటుంబాలు పడుతున్న బాధలను గుర్తు చేసుకోండి. మీరిచ్చే తీర్పుతో బీఆర్ఎస్ బాక్సులు బద్దలు కావాలె. మీరిచ్చే తీర్పుతో మరే రాజకీయ పార్టీ కూడా నిరుద్యోగులను మోసం చేయాలనే ఆలోచన రాకుండా చేయాలే. బీజేపీ అధికారంలోకి వస్తే ఇచ్చిన హామీ మేరకు బీసీ నాయకుడే సీఎం అవుతారు. బీజేపీ ఈ విషయాన్ని చెబుతుంటే... బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు బీసీలను కించపరుస్తున్నడు. నేను కేసీఆర్ ను సవాల్ చేస్తున్నా... నీకు దమ్ముంటే బీసీ వ్యక్తిని సీఎం చేస్తానని చెప్పే దమ్ముందా? కనీసం గతంలో ఇచ్చిన మాటకు నిలబడి దళితుడిని సీఎం చేసే దమ్ముందా? నువ్వు నిజంగా మనిషివైతే.. నీలో తెలంగాణ రక్తమే ప్రవహిస్తే... నీ రాజకీయ వారసుడెవరో ప్రకటించే దమ్ముందా?.... నా సవాల్ కు స్పందించాలి.? బంగారు తెలంగాణ తెస్తానని కేసీఆర్ చెప్పిన మాటలు నమ్మి జనం ఓట్లేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిండు. పేదల ఉసురు పోసుకున్నడు. అందుకే ఈ ఎన్నికలు తెలంగాణ ఆత్మగౌరవానికి, బీఆర్ఎస్ నేతల అహంకారానికి మధ్య జరుగుతున్న ఎన్నికలు. ధర్మ రక్షకులకు, ధర్మ ద్రోహులకు..... రజాకార్లకు, రామరాజ్య స్థాపకులకు మధ్య జరుగుతున్న ఎన్నికలివి. రామరాజ్యం కావాలా? రజాకార్ల రాజ్యం కావాలా? తేల్చుకోండి.కాంగ్రెస్, ను గెలిపిస్తే... కాసులకు అమ్ముడుపోతారు. ప్రమాణ స్వీకారం చేయకముందే పార్టీలు మారే చరిత్ర కాంగ్రెస్ ది. 2014లో 21 మందిని గెలిపిస్తే 10 మంది అమ్ముడుపోయారు. 2018లో 19 మందిని గెలిపిస్తే ఏకంగా 14 మంది టోకుగా అమ్ముడుపోయారు. ఇప్పుడు కేసీఆర్ 50 మంది కాంగ్రెస్ అభ్యర్థులకు పైసలిచ్చారు. సొంత పార్టీ అభ్యర్థులు ఓడిపోతున్నరని తెలిసి ఇదంతా చేస్తున్నడు. కాంగ్రెస్, ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే. ఈ మూడు పార్టీలు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని చూస్తున్నయ్. ఈ మూడు పార్టీలు దండుపాళ్యం ముఠా. దొంగలు దొంగలు ఊళు పంచుకున్నట్లు... అధికారంలోకి వస్తే ఈ మూడు పార్టీలు జిల్లాలు పంచుకుని.. ప్రజల రక్తం తాగే ప్రమాదముంది.నేను తెలంగాణ ప్రజలను కోరేదొక్కటే. మీ కోసం కేసీఆర్ రాక్షస పాలనపై యుద్ధం చేసినం. నాతోపాటు బీజేపీ కార్యకర్తలు లాఠీదెబ్బలు తిన్నరు. రాళ్ల దెబ్బలు తిన్నం. జైలుకు పోయినం. కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచిన. 15 వందల కిలోమీటర్ల యాత్ర చేసిన. పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకనై మీరంతా తలెత్తుకునేలా పోరాటాలు చేసిన. అవినీతి మరక లేకుండా మచ్చలేని జీవితాన్ని కొనసాగిస్తున్నం. దయచేసి ఈ సారి బీజేపీకి అవకాశమివ్వాలని కోరుతున్నానని బండి సంజయ్ అన్నారు.

# ఉమ్మడి జిల్లాలో పట్టుకోసం బిఆర్ఎస్ యత్నం

## ప్రత్యేక దృష్టి సారించిన మంత్రి కెటిఆర్● స్థానిక నేతలతో వరుస మీటింగ్‌లతో దిశానిర్దేశం● ప్రచారంలో దూసుకుపోయేలా నేతల వ్యూహం

**నిజామాబాద్, నవంబర్ 7 (సమ సమాజం):** ఉమ్మడి జిల్లాలో అన్ని సీట్లను కైవసం చేసుకోవడంపై బిఆర్ఎస్ దృష్టి సారించింది. కామరెడ్డిలో కెసిఆర్ పోటీకి దిగడంతో అన్ని సీట్లను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఓ వైపు కెటిఆర్, కవిత, మరోవైపు స్పీకర్ పోచారం, మంత్రి వేముల ప్రశాంతరెడ్డిలు పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలో ప్రచారం ఊపందుకుంది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో ఎనిమిది నియోజకవర్గాల్లో భారాస విజయం సాధించింది. ఎల్లారెడ్డిలో కాంగ్రెస్ నుంచి గెలుపొందిన జాజాల సురేందర్ మారిన రాజకీయ పరిస్థితులతో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తుతం తొమ్మిది స్థానాల్లో తిరిగి పాగా వేయాలనే ఉద్దేశంతో మంత్రి కేటీఆర్ రోజుకో నియోజకవర్గ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ సమాలోచన లు చేస్తున్నారు. నిఘావర్గాలతో పాటు ప్రైవేటు ఏజెన్సీల ద్వారా సేకరించిన సమాచారాన్ని ముఖ్యనేతలకు వివరిస్తున్నారు. కామారెడ్డి భారాస సమన్వయ కమిటీ సభ్యులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తూ ప్రచార సరళిని తెలుసుకుంటున్నారు. జుక్కల్ నియోజకవర్గ ముఖ్యనేతలకు ఇంటింటి ప్రచారంపై దృష్టి కేంద్రీకరించాలని సూచించినట్లు తెలుస్తోంది. బాన్సువాడ నియోజకవర్గ నేతలకు సైతం పలు సూచనలు చేసినట్లు సమాచారం. ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డి నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న నేపథ్యంలో మంత్రి కేటీఆర్ అంతా తానై వ్యవహరిస్తున్నారు. కార్యకర్తలు, నేతల మధ్య ఏర్పడిన విభేదాలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నారు. మాచారెడ్డి ఎంపీపీ, జడ్పీటీసీ వర్గాల మధ్య ఏర్పడిన వివాదాన్ని పరిష్కరించే బాధ్యతను తన భుజాన వేసుకున్నారు. సామాజికవర్గాల వారీగా నిర్వహిస్తున్న సమావేశాలకు వస్తున్న స్పందనను అడిగి తెలుసుకుంటున్నారు. పోలింగ్ కేంద్రాల కన్వీనర్ లకు బ్లూటూత్ ఓటింగ్ మిషన్‌లను పంపిణీ చేసి వాటి వినియోగంపై హైదరాబాద్‌కు చెందిన సాంకేతిక నిపుణులతో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. వీటి ఆధారంగానే ఇంటింటి ప్రచారం చేపట్టాలని కార్యకర్తలకు సూచిస్తున్నారు. ఎల్లారెడ్డి నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో మాట్లాడిన కేటీఆర్ నియోజకవర్గంలో తొమ్మిదేళ్లలో జరిగిన అభివృద్ధిని ఏకరువు పెట్టారు. భవిష్యత్తులో చేపట్టబోయే పనులను తెలియజేశారు. సురేందర్



2001 నుంచి తెలంగాణ ఉద్యమానికి వెన్నుదన్నుగా నిలిచిన తీరును తెలియజేస్తూ రెండోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. కామారెడ్డి నియోజకవర్గ భారాస ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టానని, ఎల్లారెడ్డి నియోజకవర్గ భారాస కార్యకర్తలకు అండగా నిలుస్తానని వెల్లడించారు. అభివృద్ధికి భరోసా కల్పిస్తూ కార్యకర్తల్లో జోష్ తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే గజ్వేల్‌లో కేసీఆర్ అనుచరుల భూదందాలు కామారెడ్డిలో కూడా మొదలవుతాయని ప్రచారం చేస్తున్నారు.ఇలాంటి విమర్శల ను మంత్రి కేటీఆర్ ఎలా ఎదుర్కొంటారనేది ప్రస్తుతం ఆసక్తి రేపుతోంది. నియోజకవర్గాల వారీగా పార్టీ శ్రేణుల పనితీరు, ప్రజలనాడి ఎలా ఉందనే దానిపై మంత్రి కేటీఆర్ ఆరా తీస్తున్నారు. ఇందులో భాగంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ భారాస నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని సమీక్షించడంతో పాటు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలు, నేతలు విభేదాలు వీడి కలిసికట్టుగా పనిచేయాల్సిన ఆవశ్యకతను వివరిస్తున్నారు. ఈ క్రమంలో కరెంట్, రైతుబంధు, ధరణిలపై ప్రచారం సాగుతోంది. రైతుబంధు పథకాన్ని అపాలని కేంద్ర ఎన్నికల కమిషన్‌కి కాంగ్రెస్ నాయకులు వినతిపత్రం ఇవ్వడం సరైంది కాదని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. ఇది రైతుల నోట్లో మట్టికొట్టే పనని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలని అపివేయాలనడం సిగ్గుచేటు. తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఐదు వేల మంది రైతుల కుటుంబాలని రైతు బీమా పథకాన్ని ఇచ్చాం. కర్ణాటకలో ప్రజలకు ఇచ్చిన హామీలని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌కి ఓటు వేయవద్దని తెలంగాణలో ప్రచారం చేస్తున్నారు. చెప్పింది మాత్రమే చేయడమే కేసీఆర్ లక్ష్యం. పేద, బడుగు, బలహీన వర్గాల కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుంది. రైతు వ్యతిరేకిగా కాంగ్రెస్ పార్టీ నడుస్తుంది, కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన వినతిపత్రం దుర్మార్గమైన చర్య. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు, రైతులు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి. కర్ణాటకలో ప్రజలని మోసం చేసినట్లు తెలంగాణ ప్రజలని మోసం చేయవద్దు. కామారెడ్డిలో వందలాది మంది బీఆర్ఎస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది. కాంగ్రెస్, బీజేపీ పార్టీ నాయకులకి కామారెడ్డిలో డిపాజిట్ కూడా రాదు. కామారెడ్డి నియోజకవర్గం ప్రజలు చాలా అదృష్టం చేసుకున్నారు. కామారెడ్డిలో కేసీఆర్ భారీ మెజార్టీతో గెలుస్తున్నాడని అన్నారు.

# వర్క్ ఫ్రం జైల్ .. సీఎం కేజీవ్రాల్‌తో ఆప్ ఎమ్మెల్యేలు



(మొదటి పేజి తరువాయి) విచారణకు హాజరుకాలేదు. మావేశ వివరాల్ని ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ మీడియా కు వెల్లడించారు. 'కేజీవ్రాల్‌ను ఎన్నికల్లో ఓడించటం సాధ్యం కాదని గ్రహించిన బీజేపీ, కుట్రపూరిత చర్యలకు పాల్పడుతున్నది. కేజీవ్రాల్ అరెస్టయితే.. ప్రభుత్వ అధికారులు జైలుకు వెళ్లి సీఎంతో సమావేశమవుతారు. పరిస్థితులు చూస్తుంటే మమ్మల్ని కూడా జైల్లో పెట్టొచ్చు. అప్పుడు మేమంతా జైల్లోనే క్యాబినెట్ సమావేశాలు నిర్వహిస్తాం. అప్పుడు కూడా ఢిల్లీ ప్రభుత్వ పనులు మాత్రం ఆగవు' అని భరద్వాజ్ అన్నారు. ఎన్నికల ముంగిట ఈడీని అడ్డుపెట్టుకుని విపక్ష నేతలను కేంద్రం వేధిస్తున్నదని ఆప్ ఆగ్రహం వ్యక్తంచేసింది.

# బిఆర్ఎస్‌కు కీలకంగా మారిన గజ్వేల్



(మొదటి పేజి తరువాయి) ఉపయోగించుకుంటు న్నారు. మరోవైపు ఉమ్మడి మెదక్ జిల్లాలోని 11 అసెంబ్లీ స్థానాల్లో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా మంత్రి హరీశ్ రావు పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా గజ్వేల్ ప్రచారంలో ఆయన బాగా దృష్టి పెట్టారు. బీజేపీ అధికారంలోకి వస్తే లాక్కున్న భూములన్నీ తిరిగి ఇచ్చేస్తాం. రైతుల నుంచి భూముల్ని లాక్కుని అందులో వారినే కూలీలుగా మారుస్తున్నారు. సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను ఎన్నికల ప్రచారాలకు సమాయత్తం చేయడంతో పాటు అసంతృప్తులను బుజ్జగిస్తూ ఒక్కటి చేస్తున్నారు. మల్లన్న సాగర్, కొండపొచమ్మ సాగర్ నిర్వాసితులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చి వారి మద్దతు పొందే ప్రయత్నాలు ప్రారంభించారు. దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర రెడ్డి పై దాడి జరగడంతో ఆయన ఆస్పత్రికే పరిమితమయ్యారు. దీంతో దుబ్బాక బాధ్యతలను కూడా తనపైనే వేసుకున్నారు. సిద్దిపేటకు చెందిన ముఖ్య నేతల్ని దుబ్బాక మండలాల పర్యవేక్షకులుగా నియమించి ప్రచారాలు ఆగకుండా చూస్తున్నారు. దుబ్బాకలో క్షేత్ర స్థాయి పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు ఆరా తీస్తూ ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం బాటలు వేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని 5 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు మంత్రి హరీశ్ రావు స్పెషల్ ఫోకస్ పెట్టారు. బలహీనంగా ఉన్న సెగ్మెంట్లతో పాటు బలంగా ఉన్న స్థానాల్లో కూడా అన్నీ తానై నడిపిస్తున్నారు. జహీరాబాద్, ఆందోల్, సంగారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లలో అభ్యర్థులు కాస్త బలహీనంగా ఉండడంతో పార్టీ సెకండ్ క్యాడర్ నాయకులు వారికి సహకరించడం లేదు. దీంతో వారితో సమావేశమై సమస్యలు పరిష్కరించే పనిలో పడ్డారు. అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు.

# ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి



(మొదటి పేజి తరువాయి) కోరుకుంటున్నారని.. దీనికి నాంది గజ్వేల్‌లో జరగాలని గజ్వేల్ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. "మీరు వేసే ఓటు కేసీఆర్ కుటుంబానికి వేస్తారా? మీ కుటుంబాలకు వేస్తారా. బీజేపీకి ఓటు వేస్తే మీ పిల్లల భవిష్యత్తుకు వేసినట్లు" అని అన్నారు. కాళేశ్వరం నీళ్ళు కేసీఆర్ ఫామ్ హౌస్‌కు వస్తున్నాయన్నారు. గజ్వేల్ ప్రజలు అంగట్లో పశువులు అనుకుంటున్నారని.. డబ్బులిస్తే ఓట్లు వేస్తారని అనుకుంటున్నారని.. కానీ గజ్వేల్ ప్రజలు పులి పిల్లలు అని అన్నారు. లక్షల కోట్ల రూపాయలు వెదజల్లి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని ఆయన విమర్శించారు. భద్రాచలంలో శ్రీరాముల వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వెళ్ళేది సంప్రదాయమని.. కానీ కేసీఆర్ వెళ్ళరన్నారు. గజ్వేల్ డబుల్ బెడ్ రూం ఇస్తానని ఇంత వరకు ఇవ్వలేదు కానీ ఉన్న ఇండ్లు గుంజుకున్నారని ఆరోపించారు. నియంతృత్వ పాలన మీద, రజాకార్ల పాలన మీద వదిలిన బాణం ఈటల రాజేందర్ అన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యేను కలవని ప్రజలు ఎవరైనా ఉన్నారంటే గజ్వేల్ ప్రజలే అని చెప్పుకొచ్చారు. ఈటెల రాజేందర్ గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని అనగానే పక్క నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సమావేశం పెట్టుకున్నారన్నారు. ఈ పది సంవత్సరాలు కుటుంబ అభివృద్ధి చూసుకున్నానని.. ఇప్పుడు గెలిపిస్తే ప్రజల్ని చూసుకుంటా అంటున్నారని అన్నారు. ఈటెల గజ్వేల్ నుంచి పోటీ చేస్తానని అనగానే కామారెడ్డికి కేసీఆర్ పారిపోయారన్నారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు. దేశంలో మొట్టమొదటి ప్రధానమంత్రి బీసీ బిడ్డ నరేంద్ర మోడీ అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కరెంటుపై కట్టుకథలు చెప్పడం మానుకోండి కవిత

(మొదటి పేజి తరువాయి) మెగావాట్లు మాత్రమే సరఫరా అవుతుందన్నారు. అంటే తెలంగాణ వినియోగిస్తున్న విద్యుత్‌లో పెద్దపల్లి ఎన్టీపీసీ ద్వారా వస్తున్నది కేవలం నాలుగు శాతం మాత్రమేనని స్పష్టం చేశారు. కాబట్టి కేంద్ర ప్రభుత్వమే నిరంతర విద్యుత్‌ను అందజేస్తుందంటూ అబద్ధాలను వ్యాప్తి చేయవద్దని సూచించారు. సీఎం కేసీఆర్ కృషి వల్లే తెలంగాణలో కరెంటు కష్టాలు తీరాయని, విద్యుత్ లోటు నుంచి మిగులు విద్యుత్ వరకు రాష్ట్రాన్ని అతి తక్కువ సమయంలో తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రిదేనని చెప్పారు.



# ఢిల్లీలో మాకు ఎవ్వరు బాసులు లేరు ప్రజలే మా బాసులు



(మొదటి పేజి తరువాయి) నిర్ణయించి తాము రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలు తీసుకొచ్చినం. కానీ, పీసీసీ మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రైతుబంధు దుబారా అంటున్నడు. కేసీఆర్‌కు ఏం పని లేక రైతుబంధు తెచ్చిండు అంటున్నడు. నిజంగా రైతుబంధు దుబారనేనా..? రైతు బంధును ఎత్తేసేందుకు కాంగ్రెస్ గొడ్డలి భుజాన పెట్టుకుని రెడీగా ఉన్నది. వాళ్లు గెలిస్తే రైతు బంధుకు రాం రాం అంటరు. తీర్థం బోదాం తిమ్మక్క అంటే నేను గుల్లె, నువ్వు సల్లె. తియ్యగ పుల్లగ మాట్లాడితె నమ్మి గోల్‌మాల్ కావద్దు. తర్వాత నేను చేయగలిగేది కూడా ఏముండదు. మీరే కొట్లాడాల్సి వస్తది. నేను 24 ఏండ్లు కొట్లాడిన. ఇగ మీదే బాధ్యత' అని అన్నారు.'ఇప్పుడున్న పీసీసీ అధ్యక్షుడు ఏమంటున్నడు..? కేసీఆర్ కరెంటును దుబారా చేస్తున్నడు, 24 గంటలు ఎందుకు, 3 గంటలు చాలు అంటున్నడు. మరి 3 గంటల కరెంటు సరిపోతదా..? కర్ణాటకల ఇదే కథ చేసింద్రు. ఎన్నికల ముందు 24 గంటలు ఇస్తమని చెప్పింద్రు. ఇప్పుడు 5 గంటలు ఇస్తున్నం అంటున్నరు. కానీ 4 గంటలే ఇస్తున్నరు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఇక్కడ ఓ సభల మాట్లాడుతూ.. తమ దగ్గర రోజుకు 5 గంటల కరెంటు ఇస్తున్నం, కేసీఆర్ కావాలంటే నువ్వు బెంగళూరుకు రా సూద్దువు అంటున్నడు. దానికి నేనేమన్నా? 24 గంటల కరెంటు ఇస్తోళ్ల దగ్గరికొచ్చి నువ్వు 5 గంటలు ఇస్తున్నం అంటే దేంతోటి నవ్వాల్రా బాబు నాకర్థతమైతలేదని చెప్పిన' అని సీఎం వ్యాఖ్యానించారు. : కొంతమంది నాయకులు పైసల కోసం అమ్ముడుపోవచ్చు.. కానీ మంథని ప్రజలకు చైతన్యం ఉంది.. నీవేం రంది పడాల్సిన అవసరం లేదని మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకు ముఖ్యమంత్రి కేసీఆర్ భరోసా కల్పించారు. మంథని నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పార్టీకి హైకమాండ్ ఢిల్లీలో ఉండదు. మన బాసులు తెలంగాణ ప్రజలే. ప్రజలు ఏది కోరితే అదే జరుగుతది. మన నిర్ణయాలు ఇక్కడే జరుగుతాయి. కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఢిల్లీలో స్విచ్ వేస్తేనే ఇక్కడ లైట్లు వెలుగుతాయి. ఇవన్నీ వట్టి పోసిగాళ్లే. టికెట్ల కోసం ఆఫీసులు కాలబెట్టుకుంటున్నారు. అలా లేదు మన దగ్గర. అందర్నీ బ్యాలెన్స్ చేసుకుని ముందుకు పోతున్నాం. వారికి డజన్ మంది సీఎంలు. ఏడాదికి ఎంత మంది మారుతరో తెలియదు.. కర్ణాటకలో ఏం జరుగుతుందో చూస్తున్నాం. ఒక నిశ్చితమైన అభిప్రాయం లేకుండా, ఒక సిద్ధాంతం లేకుండా, రాష్ట్రానికో నీతి పెట్టారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ కదా..? తెలంగాణలో ప్రకటించిన స్కీమ్స్ ఛత్తీస్‌గఢ్‌లో పెట్టారా..? పంజాబ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్‌లో చేస్తున్నారా..? ఏ ఎండకు ఆ గొడుగు పట్టి ఎన్నికలు అయిపోగానే బయటపడాలనేది కాంగ్రెస్ పని అని కేసీఆర్ ధ్వజమెత్తారు. మీ మధ్యలో ఉండే మధును గెలిపించాలి. పుట్ట మధు అదైర్య పడుతున్నారు. కొంత మందిని కొనుక్కుపోతున్నారని. వారి మీద ఊర్లో రియక్షన్ వస్తది. నువ్వేం చితించే పని లేదు. కొన్నోడు, అమ్ముడు పోయినోడు ఎవరో తెలిసిపోతది. నేను కరీనంరగ్ ఎలక్షన్ల ఉన్నప్పుడు అట్లనే చేశారు. చొప్పదండి నియోజకరవ్గంలో ఐదుగురు పార్టీ మండల అధ్యక్షులను కొనేశారు. ఆ ఊర్లలో వారిని దంచింద్రు.. ఐదు ఓట్లు కూడా రాలేదు. ఇక్కడ కూడా అదే జరుగుతది. నీవేం రందీపడకు ప్రజలకు చైతన్యం ఉంది. ఆ పైసల కోసం మోసపోయేటోళ్లు కాదు ప్రజలు. కొంతమంది పిచ్చి నాయకులు గొర్రెల్లాగా పోవొచ్చు కానీ.. ప్రజలకు అది లేదు. పోయిన సారి జరిగిన నష్టం తెలిసింది. నూరు కథల పడ్డా.. ప్రజల మనసులో ఏముందంటే గ్యారెంటీగా బీఆర్ఎస్ సర్కార్ వస్తది అందులో అనుమానం లేదు. అలాంటప్పుడు మధు ఉంటే లాభమైతది.. వేరే ఆయన ఉంటే లాభమైతదా..? గవర్నమెంట్ ఉన్న ఎమ్మెల్యేనే రావాలి.. అప్పుడే లాభం జరుగుతది. మంథని ఎమ్మెల్యేగా మధు గెలిస్తేనే మీకు లాభం జరుగుతుంది. ఎక్కడికి పోయినా పని చేసుకొచ్చే సామర్థ్యం ఆయనకు ఉందని కేసీఆర్ పేర్కొన్నారు. బీసీ బిడ్డలకు అవకాశం రావడం లేదని.. అవకాశం వచ్చినకాడ చైతన్యం ఏమైందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రశ్నించారు. మంథని ఎమ్మెల్యేగా బీసీ బిడ్డ పుట్ట మధును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'బీసీ బిడ్డలకు అవకాశం రావడం లేదు. మంథనిలో ఉన్న ప్రతి ఒక్క బీసీతో మాట్లాడుతన్న. రానికాడ టికెట్ రాకపాయే.. వచ్చిన కాడ చైతన్యం ఏమైతున్నట్టు.. ? నేను మంథనిలో బీసీ బిడ్డలతో పంచాయితే పెట్టుకుంట నేను చెబుతున్నారు. ఇవాళ నేను వెళ్లి తర్వాత ప్రతి బీసీ ఇంట్లో, ప్రతి బలహీన వర్గాల ఇంట్లో చర్చ జరగాలి' అని పిలుపునిచ్చారు. బీసీ నాయకుడు.. బలంగా ఎదిగి వచ్చి పని చేస్తుంటే.. ఎందుకు అతన్ని ఇబ్బంది పెట్టాలి ? అవకాశాలు వచ్చేదే తక్కువ మందికి. అవకాశం వచ్చినప్పుడు మన బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల ఐక్యత ఎందుకు లోపిస్తున్నది ? నేను మీ అందరికీ అప్పీల్ చేస్తున్నా. ఎవరైతే బీసీ ఉద్యోగస్తులున్నరో.. బీసీ విద్యార్థులున్నరో.. బీసీ రిటైర్డ్ ఎంఎ÷–లాయిస్ ఉన్నరో దయచేసి మీ చైతన్యాన్ని ఈ ఎన్నికల్లో చూపించాలి. పుట్ట మధు గత ఎన్నికల్లో ఓటమిపాలైనా.. వెంటనే వచ్చిన అవకాశంతో జడ్పీ చైర్మన్‌ను చేసుకున్నాం. నేను మీకు ఒకటే మనవి చేస్తున్నా. ఇది వెనుకబడిన ప్రాంతం. ఎలక్షన్లు కాంగనే అవతలపడేటోళ్లు కాదు. పుట్ట మధులాగా ప్రజల మధ్యనే ఉండెటోళ్లు కావాలే మనకు. మంటిపనైనా ఇంటోడు కావాల్రా అన్నారు' సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కుసున్నోళ్లకు ఓటు వేస్తే ఏమైతది ? ఫలితం ఏం వస్తుంది ? పోయి కలుసుడే. భ్రమలోపడి, వెర్రిలోపడి అలాంటివారికి ఓటువేస్తే రాదు.. ఇక్కడే ప్రజల్లో ఉండి ముండికి మన్నంటంగ తిరిగినోడే సిపాయి. వాళ్లు గెలిస్తేనే మనం బాగుపడుతాం తప్ప.. స్టయిల్‌గా వచ్చి చేతులు ఊపి మాట్లాడేవారితో కాదు. అందువల్ల నేను మీ అందరికీ కోరుతున్నా. బీసీ బిడ్డకు అవకాశం వచ్చినప్పుడు చైతన్యం చూపించి చూపించాలి. పుట్ట మధును తప్పకుండా ఈ సారి గెలిపించాలి. మంథనిలో ఒకరోజంతా మీతోనే ఉంటానన్నారు. మంథని టౌన్‌లో ఈ నియోజకవర్గ అవసరాల మీద సమీక్ష పెట్టి అవసరమైతే ప్రత్యేకంగా రూ.1000కోట్లు మంజూరు చేసి మంథని తీర్చిదిద్దే బాధ్యత నాది. మీ దరిద్రం పోగెట్టే బాధ్యత నాది అని మనవి చేస్తున్నా. మీకు ఏం అవసరాలున్నాయో మధుకు తెలుసు. ఆ రోజు నేనుకూడా ఉంటా. అన్ని మండలాల నాయకులను పిలుచుకొని.. ఆఫీసర్లను కూర్చుండబెట్టుకుందాం. మీకు ఏం ఏం చావాలో చేసి పెట్టే బాధ్యత నాది. నా మాటగా ప్రజలకు గ్రామగ్రామాల్లో అని బీఆర్ఎస్ లీడర్లు, కార్యకర్తలను కోరుతున్నా. ప్రత్యేకమైన నిధిని వెనుకబడ్డ మంథని నియోజవర్గానికి ఇస్తాం. తప్పకుండా పూర్తిస్థాయిలో అభివృద్ధికి సహకరిస్తా. మధు ఆధ్వర్యంలో ఆ పనులన్నీ చేసుకోవాలని సూచిస్తున్నా' అని సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు.

## కుంట్లూరు మైనారిటీ గురుకుల స్కూల్‌లో దారుణం

# ఆలస్యంగా వెలుగులోకి బాలిక మృతి




- పట్టించుకోని ఉన్నత అధికారులు
- సమసమాజం వార్త పత్రికను ఆశ్రయించిన బాలిక తండ్రి, బంధువులు
- నిజ నిర్ధారణకు వెళ్లిన జర్నలిస్టు అండ్ ఎడిటర్స్ ఫోరమ్ ఆఫ్ తెలంగాణ సభ్యులు
- సంఘటనపై ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించిన ఎడిటర్స్
- నీళ్లు నమిలిన కుంట్లూరు మైనారిటీ గురుకులం ప్రిన్సిపాల్
- అనుమానాలకు తావిస్తున్న బాలిక మరణం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతురాలి తండ్రి
- తక్షణమే దర్యాప్తు చేపట్టాలని మైనారిటీ సంఘాల డిమాండ్

**తెలంగాణ మైనారిటీ గురుకులాలో దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల కుంట్లూరు మైనారిటీ గురుకులంలో ఆరోవ తరగతి చదువుతున్న జాస్మిన్ అనే బాలిక అకస్మిక మృతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దసరా సెలవుల తరువాత ఇంటి నుంచి ఆరోగ్యంగా హాస్టల్‌కు చేరుకున్న బాలికకు మరుసటి రోజు జ్వరంతో బాదపడింది. సిబ్బంది పారాసెటమాల్ తో సరిపెట్టి నిర్లక్ష్యం చేశారు. అప్పటికే అపస్మారక స్థితికి చేరుకోవడంతో బాధితురాలి తండ్రికి సమాచా రం ఇవ్వడంతో బంధువులు హాస్టల్‌కు చేరుకొని ట్రీట్‌మెంట్ చేయించినా పరిస్థితి చేజారిపోయింది. మైనారిటీ గురుకులంలో ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా బాలిక మృతి చెందింది. సకాలంలో స్పందించి బాలికకు ట్రీట్‌మెంట్ ఇప్పించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేది.**

(మొదటి పేజి తరువాయి) చెందిన పింజరి జాస్మిన్ బేగం ఆరోవ తరగతి కుంట్లూరు గురుకులంలో చదువుతుంది. దసరా సెలవులను ముగించుకొని ఆరోగ్యంగా తిరిగి హాస్టల్‌కు తిరిగి చేరుకున్న మరుసటి రోజు జ్వరంతో బాదపడింది. ఆ రోజు సాయంత్రం బాధితురాలి తండ్రికి హాస్టల్ నర్సు ఫోన్ ద్వారా సమాచారం తెలపడంతో హాస్టల్‌కు చేరుకున్న బంధువుకు అపస్మారక స్థితిలో ఉన్న బాలిక కనిపించింది. అక్కడి నుంచి హుటాహుటిన సమీపంలో ఉన్న ఆస్పత్రికి తరలించగా అక్కడి ఆస్పత్రి సిబ్బంది పట్టించుకోకపోవడంతో వివిధ ప్రైవేటు ఆస్పత్రులలో ట్రీట్‌మెంట్ ఇప్పించారు. అప్పటికే బాలిక మరణించింది. మరుసటి రోజు ఉదయం బాలిక మరణించిందని వైద్యులు నిర్ధారించారు. ఆరోగ్యంగా ఉన్న బాలిక చిన్న జ్వరం కారణంగా హాస్టల్‌లో అపస్మారక స్థితిలో పడి ఉండటం, ఎవ్వరు పట్టించుకోకపోవడం కారణంగానే బాలిక ప్రాణం పోయిందని బాధిత బంధువులు ఆరోపించారు. ఈ సంఘటనపై బాధితురాలి తండ్రి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ విషయమై జర్నలిస్టు అండ్ ఎడిటర్స్ ఫోరమ్ ఆఫ్ తెలంగాణ సభ్యులు స్కూల్‌ను సందర్శించి ప్రిన్సిపాల్‌ను ప్రశ్నించారు. మైనారిటీ గురుకులం ప్రిన్సిపాల్ జ్యోతి మాట్లాడుతూ మాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. బాలికకు జ్వరం రావడంతో సకాలంలో ఆస్పత్రికి తరలించ డానికి తల్లిదండ్రులకు సమాచారం అందించా మని ఆమె అన్నారు. ట్రీట్‌మెంట్ దగ్గరుండి చేయించామని తెలిపారు. జరిగిన సంఘటన దురదుష్టకరమని అన్నారు. బాలిక తల్లి దండ్రులకు న్యాయం జరిగేందుకు పై అధికారులతో మాట్లాడి సహకరిస్తామని అన్నారు.

### ☞పారాసెటమాల్‌తో సరిపెట్టిన నర్సు

బాలిక ఆరోగ్యం క్షీణిస్తుందని తెలిసీ కూడా పట్టీ పట్టనట్లు వదిలేసిన నర్సు నిర్లక్ష్యం ఎక్కువగా కనపడుతుంది. రోజంతా అన్నం తినకుండా ఉన్న బాలికకు జ్వరం మాత్ర వేశారు. ఆ తరువాత అపస్మారక స్థితిలో చేరుకున్నాకూడా బాలిక బంధువులు వచ్చే వరకు ఆస్పత్రికి తీసుకెళ్లకుండా హాస్టల్లోనే కాలయాపణ చేశారు. ఈ నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం గాలిలో కలిసిపోయింది.

### ☞గురుకులం ప్రిన్సిపాల్ పై వరుస ఆరోపణలు

కుంట్లూరు మైనారిటీ గురుకులం ప్రిన్సిపాల్ పై వరుస ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో కొందరు విద్యార్థులపై దురుసుగా ప్రవర్తించారని, కేవలం అన్నంలో పురుగులు ఉన్నాయి అని ప్రశ్నించిన బాలికలకు టి.సి ఇచ్చి పంపించారని ఆరోపణలు ఉన్నాయి. ప్రిన్సిపాల్‌పై గతంలో పై అధికారులకు ఫిర్యా దులు చేసినా చర్యలు తీసుకోలేదని తెలుస్తుంది.

### ☞ప్రిన్సిపాల్, నర్సు పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

కేవలం ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా మా పాప మరణించిందని బాలిక తండ్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. బాలిక మరణంపై పలు అనుమానాలు ఉన్నాయని బంధువులు తెలిపారు. పైగా బాలిక మరణాన్ని ఎక్కడ ప్రస్తావించరాదని ప్రిన్సిపాల్ చెప్పినట్లు బాలిక బంధువులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ క్రమంలో మైనారిటీ సంఘాలు సహితం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. తక్షణమే దర్యాప్తు చేసి దోషులకు శిక్ష విధించాలన్నారు.



# కాంగ్రెస్, బిజెపిలను ప్రజలను నమ్మేస్థితి లేదు

(మొదటి పేజి తరువాయి) గంగుల అన్నారు. మంగళవారం రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీమంత్రి గంగుల కమలాకర్ ముగ్ధుంపుర్ , మందులపల్లి గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు గడప గడపకు వెళ్లి మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారుకాంగ్రెస్ బిజెపిలకు విలువైన ఓటు వేసి వృధా చేయొద్దని, ఆ రెండు పార్టీలు ఒకటేనని... వారికి అధికారం కట్టబెడితే... మరోసారి తెలంగాణను ఆంధ్రలో విలీనం చేసి... ఇక్కడి సంపదను కొల్లగొడుతారని గంగుల అన్నారు. తాను ఎమ్మెల్యే కాక ముందు ముగ్ధంపూర్ ఎలా ఉండేది... ఇప్పుడు ఎలా ఉందో ఆలోచించుకోవాలన్నారు. సమైక్య పాలనలో రోడ్డు లేక ఇబ్బందులు పడ్డ రోజులు ఇంకా గుర్తున్నాయని... కానీ స్వయంపాలనలో ముగ్ధుంపూర్లో గొప్పగా రోడ్లను నిర్మించామన్నారు. పచ్చని తెలంగాణను దొంగల చేతుల్లో పెట్టొద్దన్నారు. ఢిల్లీ పార్టీలకు అధికారం కట్టబెడితే... కాంగ్రెస్ బిజెపిలు ఒకటై తెలంగాణను దోచుకుంటాయన్నారు. మన పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

Edited, Printed, Published & owned by GOSUKONDA PRUDHVIRAJU, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA, Printed at Panidhar PUBLICATIONS. Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, Editor: GOSUKONDA PRUDHVIRAJU,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in